# క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే పరీక్షలు

ఆస్ట్రేలియాలో మూడు క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలు ప్రేగు, రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలను కనుగొనడానికి సాధారణ పరీక్షలను ఉపయోగిస్తాయి. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స సులభతరం అవుతుంది మరియు బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ పరీక్షలు క్యాన్సర్ సంకేతాలు లేని వ్యక్తుల కోసం. మీకు క్యాన్సర్ సంకేతాలు ఉంటే, మీ వైద్యునికి చెప్పండి.

మీకు ఆకుపచ్చ లేదా నీలం (మధ్యంతర) మెడికేర్ కార్డ్ ఉంటే ఈ మూడు పరీక్షలు ఉచితం. మీ దగ్గర మెడికేర్ కార్డ్ లేకపోతే, పరీక్షలకు ఎంత ఖర్చవుతుందో మీ వైద్యునితో మాట్లాడండి.

## క్యాన్సర్ స్క్రీనింగ్ మీ ప్రాణాలను కాపాడుతుంది.

మీకు ప్రేగు, రొమ్ము లేదా గర్భాశయ కాన్సర్ నిర్ధారణ గురించి మరింత సమాచారం కావాలనుకుంటే, సంప్రదించండి

- cancersa.org.au
- breastscreen.sa.gov.au
- ncsr.gov.au

క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత మీకు మద్దతు కావాలంటే, **క్యాన్సర్ కౌన్సిల్ SA** ను **13 11 20** పై సంప్రదించండి.



ఈ వనరును క్యాన్సర్ కౌన్సిల్ SA మరియు బ్రెస్ట్‌స్క్రీన్ SA తయారు చేసాయి, ప్రింటింగ్ మరియు అనువాదానికి కంట్రీ SA PHN నిధులు సమకూర్చింది.

Breast Screen SA

Government of South Australia
SA Health

phn COUNTRY SA
An Australian Government Initiative

**Cancer Council SA**

కాన్సర్ గురించి ఉచిత* మరియు రహస్య సమాచారం మరియు మద్దతు కోసం, సోమవారం నుండి శుక్రవారం వరకు 9.00 am - 5.00 pm:

- కాన్సర్ కౌన్సిల్ ని **13 11 20** పై సంప్రదించండి
- **cancersa.org.au** ను ఆన్లైనులో సంప్రదించండి
- ఈమెయులు **askanurse@cancersa.org.au**

ఉచిత* అనువాదకుల సేవ **131 450** లో అందుబాటులో ఉంది.

* లోకల్ కాల్ ఖర్చు

ఫిబ్రవరి 2025లో సమీక్షించబడింది

Telugu | తెలుగు

**Cancer Council SA**

# క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే పరీక్షలు

## ఆస్ట్రేలియా క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాల గురించి సమాచారం



క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం

సమాచారం మరియు మద్దతు

**13 11 20**

**cancersa.org.au**




# పేగు క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం

ఆస్ట్రేలియా, జాతీయ ప్రేగు క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాన్ని కలిగి ఉంది. తరచుగా, మీరు సంకేతాలు గుర్తించటానికి ముందే ప్రేగు క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలను కనుగొనడానికి ఈ కార్యక్రమం ఒక సాధారణ పరీక్షను ఉపయోగిస్తుంది. పరీక్ష కిట్ మీ ఇంటికి మెయిల్ చేయబడుతుంది.

45–74 సంవత్సరాల వయస్సు గల అందరు ఆస్ట్రేలియన్లు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రేగు క్యాన్సర్ పరీక్ష చేయించుకోవాలి.

**45–49 సంవత్సరాల వయస్సు:** మీ మొదటి ప్రేగు క్యాన్సర్ పరీక్షను ఆన్‌లైన్‌లో అభ్యర్థన చేయండి. ఆ తరువాత, మీరు ప్రతి రెండు సంవత్సరాలకు స్వతస్సిద్ధంగా కొత్త పరీక్షను పొందుతారు.

**50–74 సంవత్సరాల వయస్సు:** మీకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రేగు క్యాన్సర్ పరీక్షను అభ్యర్థన చేయాల్సిన అవసరం లేకుండానే పంపబడుతుంది.

### క్యాన్సర్ కౌన్సిల్ SA సిఫార్సు చేస్తుంది:

- మీ టెస్ట్ కిట్ పోస్ట్‌లో వచ్చినప్పుడు దాన్ని పూర్తి చేసి తిరిగి ఇవ్వడం.
- మీకు ప్రేగు క్యాన్సర్ సంకేతాలు ఉంటే మీ వైద్యుడిని చూడటం.
  మీ పురీషనాళం నుండి రక్తస్రావం, మీ ప్రేగులను ఖాళీ చేసిన తర్వాత టాయిలెట్‌లో లేదా టాయిలెట్ పేపర్‌పై రక్తం కనిపించడం, వివరించలేని మలబద్ధకం లేదా విరేచనాలు లేదా వివరించలేని అలసట వంటి సంకేతాలు ఉంటాయి.
- మీకు కుటుంబంలో ప్రేగు క్యాన్సర్ చరిత్ర ఉంటే మీ వైద్యుడిని సంప్రదించడం.

**QR కోడ్‌ను స్కాన్ చేయండి:**

- **మీ మొదటి పరీక్ష కిట్ లేదా ప్రత్యామ్నాయ పరీక్ష కిట్ అభ్యర్థన పంపండి.**
- **మీ భాషలో సమాచారాన్ని కనుగొనండి.**



# రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం

బ్రెస్ట్‌స్క్రీన్ SA రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి ఉచిత నిర్ధారణ మామోగ్రామ్‌లను అందిస్తుంది. మామోగ్రామ్ అంటే రొమ్ముల ఎక్స్-రే.

స్క్రీనింగ్ మామోగ్రామ్‌లు 40 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలకు, ముఖ్యంగా 50–74 ఏళ్ల వయస్సు వారికి.

మీ ఉచిత మామోగ్రామ్ బుక్ చేసుకోవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి లేదా 13 20 50 నంబర్‌లో బ్రెస్ట్‌స్క్రీన్ SAని సంప్రదించండి. వారు మీ నియామకం కోసం ఎటువంటి ఖర్చు లేకుండా మహిళా అనువాదకురాలును నమోదు చేస్తారు.

సిబ్బంది అందరూ స్త్రీలే. హాజరు కావడానికి మీ వైద్యుని నుండి సిఫార్సు (రిఫెరల్) అవసరం లేదు.

### క్యాన్సర్ కౌన్సిల్ SA మరియు బ్రెస్ట్‌స్క్రీన్ SA సిఫార్సు చేస్తున్నాయి:


- ప్రతి రెండు సంవత్సరాలకు ఉచిత స్క్రీనింగ్ మామోగ్రామ్ చేయించుకోవడం.
- మీ రొమ్ముల సాధారణ రూపాన్ని మరియు అనుభూతిని తెలుసుకోవడం ద్వారా మీరు ఏవైనా మార్పులను గమనించడం. మార్పులలో గడ్డ, చనుమొన స్రావం లేదా మీకు సాధారణం కాని ఏదైనా ఇతర మార్పులు ఉంటాయి.
- స్క్రీనింగ్ మామోగ్రామ్ మీకు సరైనది కానందున, మీరు ఏవైనా మార్పులను గమనించినట్లయితే మీ వైద్యుడిని సంప్రదించడం.

### breastscreen.sa.gov.au సంప్రదించండి:

- మామోగ్రామ్ చేయించుకోవడం గురించి మరింత సమాచారం కోసం.
- మీ భాషలో సమాచారం కోసం.

**QR కోడ్‌ను స్కాన్ చేయండి:**

- **మీ మామోగ్రామ్ నియామకాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి.**



# గర్భాశయ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం

హ్యూమన్ పాపిల్లోమావైరస్ (HPV) కి వ్యతిరేకంగా రోగనిరోధక టీకా తీసుకోవడం మరియు క్రమం తప్పకుండా గర్భాశయ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవడం వల్ల గర్భాశయ క్యాన్సర్‌ను ఆపవచ్చు.

25–74 సంవత్సరాల వయస్సు గల గర్భాశయ ముఖద్వారం ఉన్న స్త్రీలు మరియు వ్యక్తులు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వైద్యశాలలో ఈ పరీక్ష చేయించుకోవాలి. పరీక్షను మీరే చేసుకోవచ్చు (స్వీయ-సేకరణ), లేదా ఒక వైద్యుడు లేదా ఉపచారిక మీ కోసం పరీక్ష చేయవచ్చు.

### క్యాన్సర్ కౌన్సిల్ SA సిఫార్సు చేస్తుంది:

- HPV కి వ్యతిరేకంగా రోగనిరోధక టీకా పొందడం. ఈ టీకా 12–25 సంవత్సరాల వయస్సు గల వారికి ఉచితం. ఔషదాలయం లేదా వైద్యశాలలో టీకాను పొందండి. 7వ తరగతి పిల్లలకు పాఠశాలలో టీకాను వేస్తారు.
- 25 సంవత్సరాల వయస్సు నుండి గర్భాశయ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవడం.
- మీరు మీ నియామకం తీసుకున్నప్పుడు, మీకు అవసరమైతే అనువాదకుడిని అడగండి. మీరు కావాలనుకుంటే మహిళా వైద్యురాలిని లేదా ఉపచారికను కూడా అభ్యర్థించవచ్చు.
- మీకు గర్భాశయ క్యాన్సర్ సంకేతాలు ఏవైనా ఉంటే మీ వైద్యుడిని సంప్రదించడం. సంకేతాలలో మీ ఋతుస్రావం మధ్య రక్తస్రావం లేదా శృంగార సమయంలో నొప్పి ఉంటాయి.

**స్వీయ-సేకరణ ఎంపికతో సహా గర్భాశయ స్క్రీనింగ్ గురించి మరింత సమాచారం కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.**